జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 19 మార్చి 2026 పేజీలు : 14




2 లో..

## మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయం

# ప్రభుత్వ చేయూత, నూతన సాంకేతికతతో అదిక ఆదాయం పొందవచ్చు

నల్గొండ జిల్లా పట్టు పురుగుల పెంపకానికి అన్ని రకాల అనుకూలం

పంట మార్పిడిలో భాగంగా రైతులు పట్టుపురుగుల పెంపకం పై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు



10 లో..

## సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నగరపాలక సంస్థ కమిషనర్ శరత్ చంద్ర

క్యూఆర్ కోడ్ సెండ్ చేసి పన్నులు కట్టమని ఏ అధికారులు చెప్పారు...

నల్గొండ మార్చి 18 (ప్రజా జ్యోతి)

నల్లగొండ నగరపాలక సంస్థ ప్రజలందరూ కూడా ఈ సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్గొండ నగరపాలక సంస్థ కార్యాలయం అధికారులు ఎప్పుడు కూడా ప్రాపర్టీ టాక్స్ గురించి గానీ, ట్రేడ్ లైసెన్స్ విషయంలో గాని ఫీజులు చెల్లించాలంటూ ఎవ్వరికి (క్యూ ఆర్ కోడ్ ) పెట్టి డబ్బులు అడగడం చేయరు అని కమిషనర్ పేర్కొన్నారు. కొంతమంది సైబర్ నేరగాళ్లు నగర ప్రజలకు



కాల్ చేసి మరియు క్యూఆర్ కోడ్ సెండ్ చేసి పన్నులు కట్టమని అడుగుతున్నారు.కావున నగర ప్రజలందరూ కూడా ఈ సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మీ యొక్క ప్రాపర్టీ టాక్స్ ,మరియు ట్రేడ్ లైసెన్స్ ఫీజులను మున్సిపల్ అధికారులకు మాత్రమే నేరుగా చెల్లించాలని తెలిపారు.

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

– సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

చిన్న మసీదులో ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు

2





2 లో..

## నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

# మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయం

## ప్రతియేటా ఉచిత మోకాలు చిప్ప ఆపరేషన్లు చేయడం అభినందనీయం..

## మోకాలు చిప్ప మార్పిడి నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో...మీనయ్య

## ఆమె స్ఫూర్తిని కొనసాగించేందుకే సేవా కార్యక్రమాలు... డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి

## ఎంవిఎన్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోవాలి...

నల్లగొండ టౌన్ మార్చి 18 (ప్రజా జ్యోతి )



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆమె అందించిన పోరాట స్ఫూర్తిని, మానవత విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య అభిప్రాయపడ్డారు. మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆమె మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో సూర్యాపేట జిల్లాకు చెందిన ఒక నిరుపేద కుటుంబానికి జుట్టుకొండ వీరయ్య కి ఉచిత మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మల్లు స్వరాజ్యం జీవితమంతా త్యాగాలమయం అంటూ జీవితాంతం నిరుపేదల కోసం అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. ఆమె చరిత్రను మర్చిపోకుండా భవిష్యత్ తరాలకు అందించేందుకు ఆమె పేరుతో నిర్వహించే సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతీ యేటా వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత మోకాలు మార్పిడి ఆపరేషన్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. మల్లు స్వరాజ్యం మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మల్లు అరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తన జీవితాన్ని అట్టడుగు వర్గాల కోసం ధారపోసిన గొప్ప వనిత అన్నారు. మహిళా హక్కులు, ప్రజల హక్కులు, పేదల భూముల కోసం చివరి వరకు జీవించారని గుర్తు చేశారు. స్వరాజ్యం మూడు సంవత్సరాల కిందట చనిపోయారని, ఆమె పేరుతో ప్రతీ యేటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గొప్ప వ్యక్తుల స్ఫూర్తిని ముందుకు తీసుకు పోయేందుకు ఇలాంటి కార్యక్రమం దోహద పడతాయని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లోనూ మరింత ముందుకు తీసుకుపోతామని, ఇందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్న సత్యవతి హాస్పిటల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సత్యావతి హాస్పిటల్ ఎండి డాక్టర్ రామమనోహర్ మాట్లాడుతూ..స్వరాజ్యం స్ఫూర్తిగా ఎన్నో కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం చేయడం చాలా సంతోషకరమన్నారు. అందులో మా సత్యవతి హాస్పిటల్ భాగస్వామ్యం కావడం ఇంకా సంతోషంగా ఉన్నదని, మేము కూడా అనేక సేవా కార్యక్రమల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఉచిత మెడికల్ క్యాంపు లు, నిరుపేదలకు ఉచిత సర్వీస్ కూడా అందిస్తున్నామని వివరించారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అలాగే మల్లు వెంకట్ నరసింహ రెడ్డి మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో వారి మనవడు మల్లు అరుణ్ కుమార్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు. డాక్టర్ అరుణ్ కి సత్యవతి హాస్పిటల్ యజమాన్యానికి ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. వైద్య సేవలు కాకుండా విద్యార్థులకు కరాటే ఉచిత కంప్యూటర్ శిక్షణ మహిళలకు టైలరింగ్ మరియు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. మా సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వర్ధంతి పురస్కరించుకొని సామాజిక సేవకు కృషి చేస్తున్న ఎంజియు తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిత, చర్లపల్లి రెసిడెన్షియల్ కాలేజీ ఎకనామిక్స్ లెక్చరర్ షేక్ సుల్తానా ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ సంపద, సత్యవతి వైద్యశాల ఎండి సత్యనారాయణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## – సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

## చిన్న మసీదులో ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు

మిర్యాలగూడ, మార్చి 18,( ప్రజాజ్యోతి ):

ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం పట్టణంలోని చిన్న మసీదులో ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాలతో పాటు ముస్లిం మైనార్టీల కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. మిర్యాలగూడకు





1000 ముస్లిం తోఫా కిట్లు మంజూరైనట్లు తెలిపారు. నెల రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని రంజాన్ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ముస్లింలందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో ముస్లింలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నామని, వాటితో పాటు ముస్లింల సంక్షేమం కోసం అనేక పనులను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే పట్టణంలోని ముస్లిం ప్రార్థన మందిరాలతో పాటు,అవంతిపురంలోని ఈద్గాను కూడా శుభ్రం చేయటమే గాక 40 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇఫ్తార్ విందును చేపట్టి ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక గౌరవాన్ని ఇవ్వడం పట్ల మత పెద్దలు ప్రభుత్వాన్ని, స్థానిక అధికారులను నాయకత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, గుడిపాటి నవీన్, మిర్యాలగూడ తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఆర్ ఐ రామకృష్ణ, కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు అజారుద్దీన్, కౌన్సిలర్లు అబ్దుల్లా, సలీం, అయాజ్, ఇమ్రాన్, కాంగ్రెస్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మార్చి 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, తెలకంటి గూడెం లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. తెలకంటి గూడెంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న మొత్తం ఇండ్లు, ఇప్పటివరకు ప్రారంభించినవి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కాగా ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో నీటి ఎద్దడి ఉందని, ఎండాకాలం సమస్య ఎక్కువగా ఉంటుందని, అందువల్ల తాగునీటి సమస్య తీర్చాలని ఇందిరమ్మండ్ల గృహాలబ్ధిదారులు జిల్లా



కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం దూరం నుండి పైపు లైను వేసుకుని నీటిని తెచ్చుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని తెలకంటి గూడెం కు పంపిస్తానని కలెక్టర్ చెప్పారు. తాగు నీటిని సరఫరా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి తెలకంటి గూడెంకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాగునీటి పనులు మంజూరు ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా ఆయన పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

# మురుగునీటి నరకం నుంచి మట్టి మాంత్రికం... కళకళలాడుతున్న వీధి!





**తుంగతుర్తి, మార్చి 18,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెంపటి గ్రామ 8,9 వార్డులలో ఉన్న చైర్మన్ పేట వీధి నిత్యం మురుగునీటితో నిండిపోయి ప్రజలకు నరకయాతనగా మారిన వీధి, నేడు పూర్తిగా మారిపోయింది. కాలుష్యంతో, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతూ రోజువారీ జీవనం కొనసాగించడం కష్టమయ్యేది. ఈ సమస్యను గమనించిన గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, వార్డు సభ్యురాలు దేశ బోయిన కేతమ్మ స్పందించి, మురుగునీరు నిత్యం నిల్వ ఉండే వీధిలో మట్టి పోయించే పనులు చేపట్టారు. దీంతో వీధి రూపురేఖలు మారిపోయి, స్వచ్ఛంగా మారి కళకళలాడుతోంది. ఈ మార్పుతో వీధి వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను పరిష్కరించిన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను ప్రజలు అభినందిస్తున్నారు.

# ఖాకీ దుస్తుల్లో సోదరత్వం... కానిస్టేబుల్ కు ఎస్సై ఇఫ్తార్ విందు!

**తుంగతుర్తి, మార్చి 18,(ప్రజా జ్యోతి):**

తన పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తాజుద్దీన్ కు ఎస్సై క్రాంతి కుమార్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రంజాన్ నెల సందర్భంగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సహోద్యోగి పట్ల గౌరవంతో ఎస్సై క్రాంతి కుమార్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. పోలీస్ విధుల్లో నిమగ్నమై ఉండే సమయంలో కూడా మతపరమైన ఆచారాలను గౌరవిస్తూ, సహచరులకు తోడుగా నిలవడం పోలీస్ సిబ్బందిలో ఉన్న ఐక్యతను ప్రతిబింబిస్తోంది. ఈ సందర్భంగా సహచర పోలీస్ సిబ్బంది ఈ చర్యను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్ర మాలు మతసామరస్యాన్ని మరింత దోహదపడుతుందని తెలిపారు.



# భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని తొలగించిన స్థలంలోని పునః ప్రతిష్ఠించాలి

**తుంగతుర్తి, మార్చి 18,(ప్రజా జ్యోతి):**

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని తొలగించిన ఘటనపై మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మహనీయుని సేవలను గౌరవించాల్సిన స్థానంలో, కొంతమంది అగ్రవర్ణాల వ్యక్తులతో కలిసి విగ్రహాన్ని తొలగించడం హేయమైన చర్యగా స్థానికులు మండిపడుతున్నారు. ఈ ఘటనను ఖండించిన గ్రామస్తులు, తొలగించిన అదే ప్రదేశంలో తిరిగి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ.... భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను 17 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ నేడు అరుంధతి యువజన సంఘం నిర్వాహకులు దౌర్జన్యంగా బలవంతంగా మేము పెట్టిన విగ్రహాలను కొంతమంది అగ్రవర్ణ నాయకులతో కలిసి భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాన్ని తొలగించినట్లు తెలిపారు. ఇట్టి ఘటనపై స్థానిక ఎమ్మార్వో మరియు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.సామాజిక సమానత్వానికి కృషి చేసిన



మహనీయుడి విగ్రహాన్ని తొలగించడం సమాజానికి తలవంచే చర్య అని తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని ప్రజలు పోలీసులను మరియు అధికారులను కోరుతున్నారు. అనంతరం చింతకుంట్ల వెంకన్న ఆధ్వర్యంలో విగ్రహ పున ప్రతిష్ట ఏర్పాటు కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల పరశురాం, నగేష్, పరమేష్, జిలకర పరమేష్, అశోక్, వెంకటేష్, అందే పరశురాం, పవన్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది ఎలా ప్రారంభమైంది?

సృష్టి ఆరంభం నుంచి తెలుగు సంస్కృతికి ప్రతీకగా మారిన పండుగ భారతీయ సంప్రదాయాలలో ప్రతి పండుగకు ఒక చరిత్ర, ఒక భావం, ఒక సందేశం ఉంటుంది. అలాంటి పండుగలలో తెలుగు ప్రజల నూతన సంవత్సరాన్ని సూచించే ఉగాది అత్యంత ప్రాముఖ్యత గలది. “ఉగాది” అనే పదం “యుగాది” అనే సంస్కృత పదం నుంచి వచ్చింది. “యుగాది” అంటే యుగానికి ఆది --- అంటే సృష్టి ప్రారంభమైన రోజు అని అర్థం.

పురాణాల ప్రకారం సృష్టికర్త అయిన బ్రహ్మ దేవుడు చైత్ర మాస శుద్ధ పాడ్యమి రోజునే సృష్టిని ప్రారంభించాడని విశ్వసిస్తారు. అందుకే ఈ రోజును యుగాది, తరువాత ఉగాది గా పిలుస్తూ నూతన సంవత్సరారంభంగా జరుపుకుంటున్నారు. ఈ పండుగ వసంత ఋతువు ఆరంభాన్ని కూడా సూచిస్తుంది. ప్రకృతి పునర్జన్మ పొందే కాలం ఇదే కావడం వల్ల ఉగాదికి మరింత ప్రత్యేకత వచ్చింది.

**చారిత్రక ప్రాధాన్యం**

ఉగాది పండుగకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఇది కేవలం ఆధ్యాత్మిక పరమైనది మాత్రమే కాదు, ఖగోళ శాస్త్రంతో కూడా అనుసంధానమై ఉంది. చంద్రసూర్య గమనాల ఆధారంగా రూపొందించిన తెలుగు పంచాంగం ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమి రోజునే కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది.

ప్రాచీన కాలంలో రాజులు, సామ్రాజ్యాలు కూడా ఈ రోజునే తమ కొత్త కార్యాచరణలను ప్రారంభించేవారు. రైతులు కూడా ఈ కాలాన్ని కొత్త పంటల ప్రారంభానికి సంకేతంగా భావించేవారు. అందువల్ల ఉగాది పండుగ గ్రామీణ జీవనంతో బలంగా అనుసంధానమై ఉంది.

**సంప్రదాయాలు మరియు ఆచారాలు**

ఉగాది రోజున తెలుగువారు ఉదయం లేవగానే ఇళ్లను శుభ్రపరచి, మామిడి ఆకులతో తోరణాలు కడతారు. ఇది శుభప్రదంగా భావిస్తారు. కొత్త బట్టలు ధరించడం, దేవాలయాలకు వెళ్లడం, పూజలు చేయడం వంటి సంప్రదాయాలు విస్తృతంగా కనిపిస్తాయి.

ప్రత్యేకంగా మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులు వేయడం, పూలతో అలంకరించడం వంటి ఆచారాలు ఉత్సాహాన్ని పెంచుతాయి. కుటుంబ సభ్యులు కలిసి ఈ పండుగను ఆనందంగా జరుపుకోవడం సంప్రదాయం.

**ఉగాది పచ్చడి -- జీవిత తత్వం**

ఉగాది పండుగలో అత్యంత ప్రత్యేకమైనది ఉగాది పచ్చడి. ఇది కేవలం ఒక వంటకం కాదు, జీవితానికి ప్రతిబింబం. ఇందులో ఆరు రుచులు ఉంటాయి:

తీపి (బెల్లం) -- సంతోషం
చేదు (వేప పువ్వు) -- బాధ
పులుపు (చింతపండు) -- ఆశ్చర్యం
కారం (మిర్చి) -- కోపం
ఉప్పు -- ఆసక్తి
వగరు (మామిడి) -- భయం



ఈ రుచుల మేళవింపు మన జీవితంలో సుఖదుఃఖాలు కలిసే ఉంటాయని సూచిస్తుంది. ఏ పరిస్థితినైనా సమానంగా స్వీకరించాలి అనే సందేశాన్ని ఉగాది పచ్చడి ఇస్తుంది.

**పంచాంగ శ్రవణం -- భవిష్యత్తుకు మార్గదర్శనం**

ఉగాది రోజున పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. ఇందులో రాబోయే సంవత్సరానికి సంబంధించిన వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు, గ్రహాల ప్రభావం వంటి అంశాలను వివరంగా చెబుతారు.

ప్రజలు ఆసక్తిగా వింటూ తమ జీవితానికి సంబంధించిన సూచనలు తెలుసుకుంటారు. ఇది శాస్త్రం మరియు విశ్వాసం కలయికగా భావించబడుతుంది.

**సామాజిక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యత**

ఉగాది పండుగ కుటుంబాలను, సమాజాన్ని ఒకటిగా కట్టిపడేస్తుంది. బంధువులు, స్నేహితులు కలిసి శుభాకాంక్షలు చెప్పుకోవడం, పంచాంగ శ్రవణం వినడం, పచ్చడి పంచుకోవడం వంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంచుతాయి.

ఈ పండుగ మన సంస్కృతిని, సంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేసే గొప్ప అవకాశం కూడా.

**ముగింపు**

ఉగాది పండుగ మన జీవితానికి కొత్త ఆరంభాన్ని సూచిస్తుంది. పాత బాధలను వదిలి కొత్త ఆశలతో ముందుకు సాగాలని, జీవితంలోని ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరించాలని ఈ పండుగ మనకు తెలియజేస్తుంది.

సృష్టి ఆరంభానికి ప్రతీకగా నిలిచిన ఈ పండుగ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచింది.

“ఉగాది -- ప్రతి మనిషి జీవితానికి ఒక కొత్త ప్రారంభం

ఉగాది శుభాకాంక్షలు

ప్రజాజ్యోతి జర్నలిస్ట్ చింతల నర్సయ్య మోత్కూర్ 9182434167

# ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాని ప్రజా సమస్యలు

## మోత్కూర్ మండలంలో దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి గుండు వెంకటనర్సు



**మోత్కూరు మార్చి 18 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలో ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ ప్రజల దీర్ఘకాలిక సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇస్తూ అధికారంలోకి వస్తున్న నాయకులు వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

బుధవారం మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామంలో నిర్వహించిన సిపిఎం శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న గుండు వెంకటనర్సు మాట్లాడుతూ మండలంలో రోడ్లు, సాగునీటి కాల్వలు, విద్య, వైద్యం వంటి కీలక రంగాలలో అభివృద్ధి వెనుకబడి ఉందని పేర్కొన్నారు. మోత్కూర్ మండల ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ముఖ్య సమస్యలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా: ఆర్టీసీ డిపో స్థాపన 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు

పోస్ట్‌మార్టం సౌకర్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెవిన్యూ డివిజన్ ఏర్పాటు సివిల్ కోర్టు స్థాపన గురుకులాలకు సొంత భవనాలు గుండాల--మోత్కూర్ మధ్య బిక్కేరు వాగుపై కొత్త వంతెన నిర్మాణం ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. బునాదిగాని కాల్వ పనులకు రూ.261 కోట్లు మంజూరు చేశామని ప్రకటించినప్పటికీ, సంవత్సరం గడిచినా పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ పనులు పూర్తికాకపోవడంతో మోత్కూర్, అడ్డగూడూరు మండలాల రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బావులు, బోర్లు ఎండిపోతున్నాయని, పంటలు నష్టపోతున్నాయని చెప్పారు. నిధుల లేమి పేరుతో అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని, ఇది ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. తక్షణమే మండల ప్రజా సమస్యలను పరిష్కరించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో ఉగాది పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**మోత్కూరు మార్చి 18 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పట్టణంలోని అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక శుభ్రత, అలంకరణ పనులు చేపట్టి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ గడ్డం స్వప్న సోమా నర్సయ్య స్వయంగా పరిశీలిస్తూ, పండుగ నిర్వహణలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆమెతో పాటు మున్సిపల్ కమిషనర్ సతీష్ కూడా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మోత్కూర్‌లో ఉగాది పండుగ ఎంతో విశిష్టమైనదని, ప్రజలు అందరూ శాంతియుత వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేపట్టినట్లు వెల్లడించారు.

# సాగునీరందించి పంట పొలాలను కాపాడాలని రైతుల నిరసన:

**ఆర్కే మేజర్ కాలువల్లోకి దిగి నిరసన వ్యక్తం చేసిన రైతులు**

**సాగునీరు అందక ఎండుతున్న ఆయకట్టు పొలాలు**

**కోదాడ మండల రైతుల ఆవేదన**

**15 రోజుల వంతుల వారీ నీరు సరిపోవడం లేదని ఆందోళన**

**కోదాడ రూరల్, మార్చి 18 (ప్రజాజ్యోతి):**

కోదాడ మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. కళ్లముందే పంటలు నిలువునా ఎండిపోతుంటే తట్టుకోలేక రైతులు కాలువలోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు, నల్లబండగూడెం, ద్వారకుంట, రెడ్లకుంట గ్రామాల రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్కే మేజర్ కాలువలో జల దిగ్బంధం చేపట్టారు. తమ పంటలను కాపాడాలని, వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినదించారు.

**పంట చేతికొచ్చే వేళ,తప్పని తిప్పలు:**

ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ,ఈ ఏడాది సాగు ఆరంభం నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి వరకు యూరియా దొరక్క అల్లాడిపోయామని, ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేశామన్నారు. ఇప్పుడు పంట చేతికి వచ్చే కీలక దశలో పొట్ట దశ ఈనే దశ సాగునీరు అందకపోవడంతో పొలాలు



బీటలు వారుతున్నాయని కన్నీటి పర్యంతమయ్యారు. పంటలు పండి లాభాలు వస్తాయనుకుంటే, పెట్టిన పెట్టుబడి కూడా దక్కేలా లేదు అని రైతులు వాపోయారు.ప్రస్తుతం నీటి పారుదల శాఖ అధికారులు 15 రోజులకు ఒకసారి వంతుల వారీగా నీటిని విడుదల చేస్తున్నారని, అయితే ఆ నీరు ఎగువ ప్రాంతాలకే పరిమితమవుతోందని రైతులు ధ్వజమెత్తారు. మేము చివరి ఆయకట్టు లో ఉండటం వల్ల కాలువ ద్వారా వచ్చే నీరు మా పొలాల వరకు చేరడం లేదు. దీనివల్ల వందలాది ఎకరాల్లో వరి పంట ఎండుముఖం పడుతోంది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన కరువైంది అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కాగితాల మీద లెక్కలు చూపిస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో నీటి లభ్యతను చూడటం లేదని విమర్శించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఆర్కే మేజర్ కాలువకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోతే రైతు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన చెందారు.ఇప్పటికైనా యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకుని తమ పంటలను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, అధికారుల కార్యాలయాల ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాల శ్రీనివాస్, జాల వెంకన్న, గోపి, తిరపయ్య, ముత్తయ్య, మహేశ్, కార్తీక్, సోమయ్య, నగేశ్, రాంబాబు, శంకర్, నాగేశ్వరరావు, వేణు, భిక్షం సహా నాలుగు గ్రామాల రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.



# హైస్కూల్ పరీక్ష కేంద్రం సందర్శించిన తహసీల్దార్, విద్యాధికారి

**నాంపల్లి, మార్చి ,18(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన హిందీ పరీక్షలను మండల తహసీల్దార్ గూగులోత్ దేవాసింగ్, మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు సందర్శించారు. పరీక్ష కేంద్రంలో తనిఖీలు చేసి, విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 29058 నంబర్ గల కేంద్రంలో 190 మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాల 29059 కేంద్రంలో 200



విద్యార్దులు హాజరయ్యారు. మొత్తం 100శాతం విద్యార్థులు హాజరైనట్లు, హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కే. లింగారెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

ఈ పరాభవ నామ సంవత్సరంలో అన్నీ శుభాలే జరగాలి

అన్ని రంగాల ప్రజల అశలు చిగురించి ప్రతిఇంటా సిరులు పండాలి

మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 18(ప్రజాజ్యోతి)**

:ఈ పరాభవ నామ సంవత్సరంలో అన్నీ శుభాలే జరగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల ప్రజల అశలు చిగురించి.. ప్రతిఇంటా సిరులు పండాలని కోరారు. తెలుగు వారి కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై.. వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు.. ఉగాది గొప్ప పర్వదినం అని తెలిపారు. షడ్రుచుల వలె అన్ని రంగాల ప్రజలు కలిసిమెలసి ఐక్యతతో ముందుకు సాగాలని.. ప్రకృతి అనుకూలించి రైతులతో పాటు ఉద్యోగ వ్యాపార అన్నిరంగాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

-అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న



నార్కట్ పల్లి, మార్చి 18 ( ప్రజా జ్యోతి):గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మికులకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటుచేసి వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను సిఐటియు నాయకులను అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడానికి నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళుతున్న నాయకులను మరియు కార్మికులను అరెస్టు చేయడం నిర్బంధించడం సరైన పద్ధతి కాదని ప్రమాద బీమా,పిఎఫ్ ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని కార్మికులకు వేతనాల కోసం సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేసి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

# నానో యూరియా తో పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ

- ఇంచార్జ్ ఏ డి ఏ సైదా నాయక్

**మిర్యాలగూడ, మార్చి 18,( ప్రజాజ్యోతి ):**



నానో యూరియా వాడకం వలన పెట్టుబడి ఖర్చు తగ్గి, అధిక దిగుబడులు వస్తాయని మిర్యాలగూడ ఇంచార్జ్ ఏ డి ఏ సైదా నాయక్ అన్నారు.బుధవారం మిర్యాలగూడ మండలం ఐలాపురంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైదా నాయక్ పాల్గొని రైతులకు నానో ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. నానో యూరియా వాడకం ద్వారా భూసారం మెరుగుపడి, పంటలకు అధిక దిగుబడులు లభిస్తాయని, రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా పంటలకు రోగనిరోధక శక్తి పెరిగి, చీడపీడల ప్రభావం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇతర రసాయన మందులతో కలిసి నానోయూరియాను స్ప్రే చేయవచ్చని కూడా సూచించారు. గుళికల యూరియా కంటే నానో యూరియా అద్భుతంగా పనిచేస్తుందని రైతులు అవగాహన చేసుకుని నానో యూరియా వాడకం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్య నాయక్ , ఏఈవోలు మాలావత్ రమేష్,షఫీ, మాజీ సర్పంచ్ సైదా నాయక్,సంద్రాల వెంకన్న ,శ్రీనివాస్ , మంగ్త నాయక్ , లింగయ్య ,శంకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల కోసం పోరాటాలు చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం

- మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర నాయకుడు జూలకంటి

**మిర్యాలగూడ,మార్చి 18,( ప్రజాజ్యోతి ):**



భూస్వామ్యకుటుంబంలో పుట్టినా పీడిత ప్రజల కొరకు అహర్నిశలు పోరాటాలు చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభ లో ఆమె చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, మానవాళి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె నిజాంకు రజాకార్లకు,భూస్వాములకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాటాలు చేసి పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు.వారు చేసిన పోరాటం ఫలితంగానే 10 లక్షల ఎకరాలు పేదలకు పంచడం జరిగిందని, వెట్టిచాకిరిని రద్దు చేయించారని అన్నారు. అలాంటి పోరాటాలు మరువలేనివని,నేటి యువతకు ఆదర్శమని ఆయన అన్నారు.ఎత్తిన జెండాను దించకుండా ఆ జెండా దేశవ్యాప్తంగా రెపరెపలాడాలని ఆశించిన రోజు రావలని అన్నారు. ప్రపంచ సంపదను కొందరికే దోచుకోవడం కోసం ఈనాటి పాలకులు పెట్టుబడిదారులకు గులాంగిరి చేస్తున్నారని అలాంటి పాలకులను పారద్రోలి పేదలకు న్యాయం చేయాలన్నది ఆమె ఆశయమన్నారు. అందుకు ఆమె ఎంచుకున్న మార్గం మార్క్సిజమేనని ఆ సిద్ధాంతం వల్లనే మానవాళికి విముక్తి అని తెలిపారు.మతాలపేరుతో ఈనాటి మతోన్మాదులు చేస్తున్న కుట్రలను, వారి రెచ్చగొట్టే ప్రసంగాలను యువత వినకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని ఆమె ఆశించారన్నారు. తుది శ్వాస వరకు ఆమె పోరాటాలు చేసిందని ఆ పోరాటాలు సఫలీకృతం అవుతున్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యుడు రాగిరెడ్డి మంగారెడ్డి, పట్టణ కార్యదర్శులు గౌతమ్ రెడ్డి,భావండ్ల పాండు, జగదీష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసమే పోరాటం

**ఆలేరు మార్చి 18 ప్రజా జ్యోతి**

రైల్వే కార్మికుల హక్కుల కోసమే దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నిరంతరం ఉద్యమిస్తుందని యూనియన్ డివిజన్ కార్యదర్శి రవీందర్ , ఏ డి ఏ సి సి ఏ అధ్యక్షుడు చిలుకు స్వామి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఏర్పడిందని గుర్తు చేశారు ఇంజనీరింగ్ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రైల్వే రద్దీ కానుకూలంగా పోస్టులను పెంచాలన్నారు కార్మికులపై పనిపారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తిరుపతిరావు, సెక్రెటరీ దేవరాజు ఎలేందర్, ట్రెజరర్ వేణుబాబు, వైస్ చైర్మన్ అసిస్టెంట్ సెక్రటరీలు స్వర్ణలత, రవికుమార్, శ్రీధర్ ,తిరుపతి, ప్రవీణ్ రమేష్ మహేందర్, మహిళా ఉద్యోగులు సరిత ,రాజ్యలక్ష్మి, హేమలత ,రవళి, ప్రతిప, సరిత ,యూత్ కమిటీ మెంబర్ కిరణ్ ,శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ మెంబర్స్ పరశురాములు ,వెంకటేష్, శ్రీకాంతు, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాగునీరు అందక ఎండిపోతున్న పంటలు


### తక్షణమే పూర్తిస్థాయి నీటిని విడుదల చేయాలి

### - తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్

### - చివరి ఆయకట్టు రైతులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన

**కోదాడ రూరల్ , మార్చి 18 (ప్రజాజ్యోతి):**

కోదాడ నియోజకవర్గ పరిధిలోని చివరి ఆయకట్టు భూములకు తక్షణమే పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేసి, ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో సాగునీరు అందక వరి పొలాలు బీటలు వారుతున్న పరిస్థితిపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం అధికారులు 15 రోజులకు ఒకసారి వంతుల వారీగా సాగునీటిని విడుదల చేస్తున్నారని, అయితే ఆ నీరు ఎగువ ప్రాంతాలకే పరిమితమవుతోందని విమర్శించారు. కాలువల ద్వారా వచ్చే నీరు చివరి ఆయకట్టు వరకు చేరకపోవడంతో వందలాది ఎకరాల్లో పంటలు నిలువునా ఎండిపోతున్నాయని వాపోయారు. క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు



అన్నారు. ఒకవైపు ప్రభుత్వం నుండి రైతు భరోసా సాయం అందక, మరోవైపు సకాలంలో యూరియా దొరక్క రైతులు నానా అగచాట్లు పడి అప్పులు తెచ్చి పంటలు సాగు చేశారు. తీరా పంట చేతికి వచ్చే కీలక దశలో నీరు అందక ఎండిపోతుంటే దిక్కుతోచక రైతాంగం అల్లాడిపోతోంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కాయకష్టం సంగతి దేవుడెరుగు, పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు ఆర్థికంగా కుదేలై అప్పుల పాలవుతారని హెచ్చరించారు. మానవతా దృక్పథంతో ఆలోచించి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మరియు సాగునీటి శాఖ అధికారులు యుద్ధప్రతిపాదికన స్పందించాలని ఆయన కోరారు. పంటలు పూర్తిగా చేతికి వచ్చేంత వరకు చివరి ఆయకట్టు భూములకు సైతం పూర్తి స్థాయిలో నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సహనాన్ని పరీక్షించకుండా వెంటనే నీటిని విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామసభలో సమస్యలపై చర్చ.. గ్రామ సర్పంచ్ మధు



**ఆలేరు మార్చి 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారజిపేట గ్రామంలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. ప్రజా పాలనలో భాగంగా గ్రామంలోని వివిధ సమస్యలపై ప్రజలతో కలిసి చర్చించారు. ముఖ్యంగా గ్రామ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, అంతర్గత రహదారుల దుస్థితి వంటి అంశాలపై గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, కొంతకాలంగా తాగునీటి సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలు వేగవంతం చేయాలని, గ్రామ స్థాయిలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సమావేశంలో సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శక పాలన కొనసాగించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. అలాగే ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగరాజు, బాలరాజు, సంతోష్, శ్రీనివాస్, ప్రశాంత్, సునీత, సప్రియ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ రిజల్ట్ లో సత్తా చాటిన శ్రీ బాలాజీ నవోదయ సైనిక్ అకాడమీ

### జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన సాయి శ్రీయాంక్

**కోదాడ టౌన్, మార్చి18 ( ప్రజా జ్యోతి):**

పట్టణంలోని శ్రీ బాలాజీ నవోదయ సైనిక్ అకాడమీ విద్యార్థులు జిల్లా ర్యాంకులు సాధించి సత్తా చాటార ని అకాడమీ నిర్వాహకులు విజయ్ తెలిపారు. బుధవారం నవోదయ లో మంచి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను శాలువా, బొకేలతో సన్మానించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ ఇదేవిధంగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నవోదయ రిజల్ట్ లో జిల్లా ఫస్ట్ ర్యాంక్ ఎం సాయి శ్రీయాంక్ , జిల్లా థర్డ్ ర్యాంక్ టి విశ్వదీప్,జిల్లా ఫోర్త్ ర్యాంక్ భూక్యా రుచిత , సిహెచ్ సహస్ర జిల్లా 48 వ ర్యాంక్ సాధించారు. జిల్లా ర్యాంకులు సాధించడంతో విద్యార్థులను అభినందించారు. అంచలంచెలుగా శ్రీ బాలాజీ నవోదయ సైనిక్ అకాడమీ లో ర్యాంకులు రావడంతో పలువురు అభినందనలు తెలియజేశారు. తమ పిల్లలకు జిల్లా ర్యాంకులు రావడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లలిత, విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

పట్టణంలోని శ్రీ బాలాజీ నవోదయ సైనిక్ అకాడమీ విద్యార్థులు




జిల్లా ర్యాంకులు సాధించి సత్తా చాటార ని అకాడమీ నిర్వాహకులు విజయ్ తెలిపారు. బుధవారం నవోదయ లో మంచి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను శాలువా, బొకేలతో సన్మానించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ ఇదేవిధంగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నవోదయ రిజల్ట్ లో జిల్లా ఫస్ట్ ర్యాంక్ ఎం సాయి శ్రీయాంక్ , జిల్లా థర్డ్ ర్యాంక్ టి విశ్వదీప్,జిల్లా ఫోర్త్ ర్యాంక్ భూక్యా రుచిత , సిహెచ్ సహస్ర జిల్లా 48 వ ర్యాంక్ సాధించారు. జిల్లా ర్యాంకులు సాధించడంతో విద్యార్థులను అభినందించారు. అంచలంచెలుగా శ్రీ బాలాజీ నవోదయ సైనిక్ అకాడమీ లో ర్యాంకులు రావడంతో పలువురు అభినందనలు తెలియజేశారు. తమ పిల్లలకు జిల్లా ర్యాంకులు రావడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లలిత, విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆస్క్ అధ్యక్షురాలిని సన్మానించిన ఆస్క్ సభ్యులు

### 15 సంవత్సరాలుగా ఉచిత కోచింగ్ సెంటర్ ను నిర్వహించడం అభినందనీయం

### ఆస్క్ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసిన సభ్యులు

**కోదాడ టౌన్, మార్చి18 (ప్రజా జ్యోతి):**

కోదాడ, మార్చి 18: గత 15 సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో ఉచిత పాలిటెక్నిక్, టిఎస్ఆర్జెసి కోచింగ్ ను ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఆస్క్ (అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం) అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య ను వారి నివాసంలో ఆస్క్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ సంవత్సరం కూడా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఉచిత కోచింగ్ సెంటర్ ను నిర్వహించాలనే సంకల్పంతో ఆస్క్ సభ్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ



ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఎమ్మెస్ కళాశాలలో ఉచిత కోచింగ్ సెంటర్ నిర్వహిస్తామని వారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు అయిపోయిన వెంటనే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్క్ సభ్యులు మాగి గురవయ్య, కుడుముల స్వామి దాస్, బల్గూరి దుర్గయ్య, ఎలమర్తి శౌరి, గంధం బుచ్చారావు, మాతంగి ప్రభాకర్ రావు, బొడ్డు హుస్సేన్, చెరుకుపల్లి కిరణ్, అమరబోయిన వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమాలు

అనంతగిరి మార్చి 18( ప్రజాజ్యోతి): గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు సర్పంచ్ బొల్లి కొండ జయరాజు తెలిపారు. మండల పరిధిలోనీ వెంకట్రామాపురం గ్రామంలో మహిళా సంఘం భవన తోపాటు పదో వార్డులోని సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బొల్లికొండ జయరాజు బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు ఆర్థిక,సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని,స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకొని కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సహకారంతో 10 లక్షల వ్యయంతో మహిళ సంఘం భవనాన్ని,అదేవిధంగా 5లక్షల వ్యయంతో రామ్ రెడ్డి పాలెం ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టామని తెలిపారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగలక్ష్మి,ఉపసర్పంచ్ చల్ల కోటయ్య,10వ వార్డు మెంబర్ పర్వతం కవిత శ్రీను,పాలకవర్గం,గ్రామ పెద్దలు అమరనేని వేదాంతరావు,వేనేపల్లి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల హామీని అమలు చేయాలి

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

**నల్లగొండ మార్చి 18 (ప్రజా జ్యోతి )**

గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మికులకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటుచేసి వేతనాలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో నలగొండ మండల కేంద్రంలో భాస్కర టాకీస్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బట్టలతో నిరసన తెలియజేశారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడాన్నీ నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళుతున్న నాయకులను,కార్మికులను అరెస్టు చేయడం నిర్బంధించడం సరైన పద్ధతి కాదని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అర్హత కలిగిన కారోబర్లను, బిల్ కలెక్టర్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు వేతనాల కోసం ప్రత్యేక గ్రాంట్ ఏర్పాటు చేసి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. పంచాయితీ ట్రాక్టర్ డ్రైవర్లకు గ్రామపంచాయతీ నిధులతోనే డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించాలని అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వేతనాలు చెల్లించమని అడిగితే వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దున్నే లేచి గ్రామాలను శుభ్రంగా ఉంచి గ్రామానికి అవార్డు రావడం లో ముఖ్యపాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పై కక్ష సాధింపులు ఆపాలని, ఈ బడ్జెట్ సమావేశాలలోనే కార్మికులకు వేతనాల కొరకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్




చేశారు. కార్మికులకు రావలసిన బట్టలు, సబ్బులు, నూనెలు గ్రామపంచాయతీ నిధులనుండి చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నల్గొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సోషల్ మీడియా బాధ్యులు ఇరిగి ఎల్లేష్, మండల నాయకులు బోగరి సైదులు, కాశీమల్ల రవి, భీమనపల్లి మల్లయ్య, బక్కతోళ్ళ ప్రణయ్, కాసర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల భద్రత కోసమే సిసి కెమెరాలు

## సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ

**మునగాల మార్చి 18 ప్రజా జ్యోతి ):-**



గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతి భద్రతలు అదుపులో ఉండడానికి సీసీ కెమెరాలు చాలా ఉపయోగకరమని రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాలతో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో గ్రామ ప్రధాన ప్రవేశ మార్గాల కూడలిలో అత్యాధునిక సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గ్రామంలో మరో రెండు ప్రధాన మార్గాల వద్ద,శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద,బొడ్రాయి సెంటర్,పంచాయతీ కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బ్రహ్మారెడ్డి,గ్రామ పోలీస్ అధికారి నర్రా రవి,సీతానగరం సర్పంచ్, రేపాల గ్రామ వార్డు మెంబర్లు మేరుగు బుజ్జిరాజ్,మేరుగు ఎల్లమ్మ శ్రీనివాస్,కాంగ్రేస్ పార్టీ నాయకులు బెజవాడ సీతారాములు, రిటైర్డ్ ఉద్యోగులు పందిరి పుల్లారెడ్డి,చిట్యాల నర్సిరెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ గంట సోమన్న,బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి రంగా, పందిరి శేషిరెడ్డి,ఎమ్మార్పీస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేరుగు వెంకటేశ్వర్లు,కాంగ్రేస్ పార్టీ నాయకులు మేరుగు గుమ్మడి, రావులపెంట సతీష్, సోమపంగు శ్రావణ్,జంగపల్లి కృష్ణ,గ్రామ పెద్దలు, యువకుకులు పాల్గోన్నారు.

# ముస్లిం సోదరులకు అండగా ప్రభుత్వం......

## ఇఫ్తార్ విందులో మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి.....

**మోతె మర్చి 18( ప్రజా జ్యోతి ):**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. సిరికొండ గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాలుపంచుకున్నారు. అనంతరం, తెలంగాణ ప్రభుత్వం రంజాన్ తోఫా కింద అందిస్తున్న ఉచిత బట్టలను ముస్లిం సోదరులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగ వేళ పేద ముస్లిం కుటుంబాల్లో సంతోషం నింపాలనే ఉద్దేశంతో



ప్రభుత్వం ఈ కానుకలను అందజేస్తోందని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

### అధ్యక్షునికి ఘన సన్మానం:

తమ ఆహ్వానాన్ని మన్నించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నందుకు మరియు ప్రభుత్వ పథకాలను చేరువ చేస్తున్నందుకు కృతజ్ఞతగా ముస్లిం సోదరులు కీసర సంతోష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామ సర్పంచ్ బుర్ర వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ శివరంజని రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేత...

## పాలడుగు నాగార్జున

**నల్లగొండ మార్చి 18 (ప్రజా జ్యోతి )**

భారతదేశ అత్యున్నత ప్రమాణిక గ్రంథమైన రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, జై భీమ్ మహాసేన జాతీయ అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న డిమాండ్ చేశారు. బుధవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులు, బాధ్యతలు, సమానత్వం వంటి విలువలను నేర్పే అత్యంత ముఖ్యమైన పత్రం అని తెలిపారు.భావి భారత పౌరులుగా ఎదుగుతున్న విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు. కేరళ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చి, ప్రతి విద్యార్థికి రాజ్యాంగ పుస్తకాలను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని పాఠ్యాంశాల్లో రాజ్యాంగాన్ని చేర్చి, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దళితవాది విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షులు మాస్టర్జీ, కెవిపియస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శీను, వంటపాక యాదగిరి, రమణ తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### ప్రెసిడెన్సీ విద్య సంస్థ ల చైర్మన్ తీగల జయలక్ష్మి

### ముస్లిం మైనారిటీ లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

### హాజరైన విద్యార్థులు తల్లిదండ్రులు

### పలువురు మైనారిటీ రాజకీయ నాయకులు







**భువనగిరి,మార్చ్ 18**

(ప్రజాజ్యోతి)పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ప్రెసిడెన్సీ,విద్యాసంస్థల అధినేత,తీగల జయలక్ష్మి



ఆధ్వర్యంలో,పట్టణం లోని తాతా నగర్ లోని ప్రెసిడెన్సీ పాఠశాల లో ముస్లిం, మైనారిటీ లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్,మాసాన్ని పురస్కరిం చుకొని కుల మతాలకు అతీతంగా ముస్లిం మైనా ర్టీలకు,సోదర భావంతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా పవిత్ర రంజాన్ మాసంలో,ఎంతో కఠోరంగా ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదర సోదరిమ నులకు,విద్యార్థుల కు వారి తల్లి దండ్రులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు,ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే భువనగిరి పట్టణ,ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషా లతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. అలాగే మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ గంగ జమున తహేజీబ్ లాంటి పండుగ వాతావరణం గత ఏండ్ల నుండి భువనగిరి లోని ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో కొనసాగుతుందని దానికి నిదర్శనం తీగల జయలక్ష్మి అని అన్నారు. అదే విధంగా కుల మతాలకు అతీతంగా,తన పాఠశాల లో చదివే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చదువును అందజేస్తున్నారని అన్నారు.వారు ఇచ్చిన ఇఫ్తార్ విందు దేవుడు స్వీకరించాలని అన్నారు.వారికి వారి కుటుంబానికి అల్లాహ్ ఆశీస్సులు ఎప్పటికి ఉంటాయని అన్నారు.అలాగే ఎల్లప్పుడూ ముస్లిం, మైనార్టీలకు ఇతర వర్గాల వారికి చదువు పరంగా అందుబాటులో ఉంటారని తెలిపారు.హిందూ ముస్లిం బేదాభిప్రాయం లేకుండ అందరు కలిసి మెలిసి ఉండాలని ఇఫ్తార్ పార్టీ లో విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కో ఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు,మరియు కాంగ్రెస్ పార్టీ డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎండీ మాజహర్, అడ్వకెట్ హమీద్ పాషా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఇస్తియాక్,జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టకు గండి.... గ్రామానికి గుబులు.. రైతులకు గండం



**తుంగతుర్తి, మార్చి 18,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ పెద్ద చెరువు కట్ట పెద్ద తూము వద్ద భారీ గండి పడటం స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా పెద్ద తూము వద్ద ఏర్పడిన ఈ గండి విస్తరిస్తూ ప్రమాదకరంగా మారుతోంది. చెరువు కట్ట పక్కనే రహదారి ఉండడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడైనా కట్ట మరింత దెబ్బతిని ప్రమాదం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తమ పంటల భద్రతపై కూడా ఆందోళన చెందుతున్నారు. చెరువు కట్ట దెబ్బతింటే నీటి నిల్వలు వృథా అవడంతో పాటు వ్యవసాయానికి తీవ్ర నష్టం కలగవచ్చని వారు చెబుతున్నారు. గ్రామ సర్పంచ్ స్థానిక రైతులు ఇరిగేషన్ అధికారులు, గ్రామ కార్యదర్శి తో కలిసి గండిని పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, గండి పూడ్చే పనులు చేపట్టి చెరువు కట్టను బలోపేతం చేయాలని గ్రామ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి: ఇ ఎల్ వి భాస్కర్

**చౌటుప్పల్, మార్చి 18 ( ప్రజా జ్యోతి):**

యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసి వ్యాపార రంగంలో రాణించాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి రోడ్డులో నూతనంగా ప్రారంభించిన గాన్విక కిరాణా దుకాణాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపార ప్రోత్సాహకంగా రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందితేనే స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారికి ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్, ఆలె చిరంజీవి, ఉదరి యాదయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# బాల్య మిత్రుని కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం

**నడిగూడెం,మార్చి 18, ప్రజా జ్యోతి:**

మానవతా హృదయానికి నిదర్శనంగా, బాల్య మిత్రులు కలిసి తమ సహచరుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974--75 విద్యాసంవత్సరంలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రులలో షేక్ మౌలానా (కత్తులు) ఒకరు. ఆయన కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించారు. మౌలానాకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాల్య మిత్రులు దాదాపు 50 సంవత్సరాల అనంతరం తిరిగి కలుసుకొని, తమ మిత్రుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకొని, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, మౌలానా భార్యకు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యండి అఫ్జల్, చిల్లంచర్ల సత్యనారాయణ, పున్నం గోపాలరావు, కొండా వెంకన్న, కొండా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యం: సర్పంచ్ నిరంజన్ గౌడ్

చౌటుప్పల్, మర్చి18 ( ప్రజా జ్యోతి ): విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని దండు మల్కాపురం సర్పంచ్ నిరంజన్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొర్రలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి హామీ) నిధులతో నిర్మించనున్న కిచెన్ షెడ్, మరుగుదొడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలు కోసం కిచెన్ షెడ్, పారిశుధ్యం కోసం నూతనంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి, పాలకవర్గ సభ్యులు, పాఠశాల



సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆకట్టుకున్న ముందస్తు ఉగాది వేడుకలు.



**నడిగూడెం ,మార్చి 18, ప్రజా జ్యోతి:**

నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ ప్రాశస్త్యం గురించి పాఠశాల ప్రిన్సిపాల్ సులోచన కరస్పాండెంట్ బుస్సా మహేష్, విద్యార్థులకు వివరించారు శ్రీ పరాభవన సంవత్సరంలో విద్యార్థులకు అన్ని శుభాలు కలగాలని కోరారు. విద్యార్థులు షడ్రుసులతో కూడిన ఉగాది పచ్చడి కొత్త కుండలో చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, సిరాజ్, రాంబాబు, లక్ష్మి, నిషిత, భవాని, మల్లిక, రజియా, వీర కుమారి ,జ్యోతి నాగమణి, స్వప్న ,శిరీష, విజయ పాల్గొన్నారు.

# గ్రామాల్లో భూముల రీ-సర్వే: రెవెన్యూ సిబ్బందికి సహకరించాలి .. తహసిల్దార్ శ్రీనివాసరావు

**నూతనకల్..మార్చి 18 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే చేయుటకు గ్రామాలకు వచ్చే రెవిన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండల పరిధిలోని ఎడవెల్లి పెదనేమిలా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి మాట్లాడుతూ రి



సర్వే వలన రైతులకు కలిగే ఉపయోగాలను భూ తగాదాలు లేకుండా భూ సరిహద్దులను ఏర్పాటు చేయుటకు రైతులు సహకరించాలని కోరారు సర్వే అనంతరం రైతులకు భూభారతి చట్టం ప్రకారం భూ ఆధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు జటంగి సరిత కృష్ణ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి సర్వే ల్యాండ్ రికార్డుల అధికారి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ప్రకాష్ శైలజ హసన్ సందీప్ ఐ జి పి ఓ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం చేయూత

**సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్**

**మునగాల, మార్చి 18 (ప్రజా జ్యోతి):**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మునగాల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రంజాన్ తోఫా పథకం కింద అందిస్తున్న ఉచిత బట్టలను స్థానిక తహసీల్దార్ సరితాతో కలిసి సర్పంచ్ ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పండుగ వేళ పేద ముస్లిం కుటుంబాల్లో ఆనందాన్ని పంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కానుకలను అందజేస్తోందని తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు. రంజాన్ మాసం అందరికీ శాంతి, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా



గ్రామంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఆర్ఐ కల్పన, గుండు నాగేశ్వరరావు, అక్కినపల్లి రవి, ముస్లిం మత పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగార్జున స్కూల్లో ఇఫ్తార్ విందు....

**రామన్నపేట, మార్చ్ 18 ప్రజా జ్యోతి**

రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు బుధవారం నాగార్జున స్కూల్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై డి. నాగరాజు పాల్గొని మాట్లాడారు.బుధవారం మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాగార్జున స్కూల్ తరపున ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు,మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ను పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ నకిరేకంటి నాగరాజు, ప్రిన్సిపాల్ రేఖ, ఏఎస్ఐ సురేందర్, ఏటెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి జమ్మిరుద్దీన్, నాయకులు ఎం.డి. అక్రమ్, ఎండి వహీద్, ఎస్ కే చాంద్, ఎండి అన్వర్,చాంద్ పాషా, షేక్ ఫిరోజ్ పాషా, ఆరి ఫ్, అంజాద్, పాఠశాల అధ్యాపకులు విజయ శ్రీ,వినీషా,స్వప్న, మీర్జా అక్రమ్,నరసింహ, బొడ్డు బిక్షపతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# బచ్ పన్ అకడమిక్ హైట్స్ స్కూల్లో ఘనంగా ఉగాది, రంజాన్ వేడుకలు

**మిర్యాలగూడ,మార్చి 18,( ప్రజాజ్యోతి )**

: పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న బచ్ పన్ అకడమిక్ హైట్స్



స్కూల్లో బుధవారం ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ నూరుద్దీన్ మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకుఅందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఉగాది పండగే మన తెలుగువారి అందరికీ నూతన సంవత్సరమని అన్నారు. ఉగాది రోజు చేసే ఉగాది పచ్చడిలో జీవిత పరమార్థం దాగి ఉంటుందని అన్నారు. అన్ని మతాల సారం ఒకటేనని అవి మనిషిని సన్మార్గంలో నడిపించడం కోసమేనని అన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బండారి అఖిల ,హేమ, సంధ్య, చంద్రకళ, కీర్తన, ఐశ్వర్య, శిల్ప ,షరీఫ్ ,చంద్రశేఖర్, ఆండాలు ,లక్ష్మి ,సంధ్య ,మంగ, శ్రీను పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు తోఫా పంపిణీ




ఆలేరు మార్చి 18 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సారాజిపేట గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామ సర్పంచ్ కంతి మధు ఆధ్వర్యంలో తోఫ పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు నాగరాజు ,బాలరాజు , సంతోష్ శ్రీనివాస్, ప్రశాంత్, సునీత ,సుప్రియ, లలిత, ముస్లిం సోదరులు రసూల్, మున్నా బేగం, సలీం ,సోఫియా పాల్గొన్నారు.

# నవోదయ గురుకులకు ఎంపికైన సాత్విక్..

నూతనకల్.. మార్చి 18 (ప్రజా జ్యోతి):



నవోదయ గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన గుండగాని సాత్విక్ ఎంపికైనట్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పు నాగయ్య బుధవారం తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాత్విక్ పట్టుదలతో చదివి 89 మార్కులతో 34 వ ర్యాంకు సాధించి పాఠశాల ప్రవేశానికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ప్రవేశ సీటు సంపాదించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నారబోయిన నాగేశ్వర్ రావు,లింగాల శ్రీనివాస్, రేణుక లు,గ్రామస్తులు సాత్విక్ కు అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి

మఠంపల్లి మార్చి 18 (ప్రజాజ్యోతి)

మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ ఏసుమళ్ల వీరలక్ష్మి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీమతి ఆదూరి స్రవంతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క మధ్యాహ్న భోజనమును మరియు పాఠశాల పరిసరాలను, విద్యార్థుల సంఖ్యను,విద్యా ప్రమాణాలను పరిశీలించారు.అదేవిధంగా అంగన్వాడి కేంద్రం మరియు భవిత కేంద్రమును సందర్శించి సంతృప్తిని తెలియజేశారు.పాఠశాల చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తపరిచారు.వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. కిరీటం,ఉపాధ్యాయులు రాజకుమారి,వసంత లక్ష్మీ కుమారి,రంగారావు,సుందరమ్మ,నాగలక్ష్మి జ్యోతి,ఉమ, అంగన్వాడి టీచర్ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

### ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

### మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ జబ్బార్

### ఆర్డీవో సూర్యనారాయణ







కోదాడ టౌన్,మార్చి18 (ప్రజా జ్యోతి):

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ జబ్బార్, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఒక్కపొద్దు లో ఉన్న ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ముస్లింల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.మైనార్టీ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాజిద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంఈఓ సలీం షరీఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, వరప్రసాద్ రెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, పందిరి నాగిరెడ్డి,చింతలపాటి శ్రీనివాస్, బాజాన్, బాగ్దాద్, రహీం, అహ్మద్ అలీ,మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చేయూత, నూతన సాంకేతికతతో అదిక ఆదాయం పొందవచ్చు

### నల్గొండ జిల్లా పట్టు పురుగుల పెంపకానికి అన్ని రకాల అనుకూలం

### పంట మార్పిడిలో భాగంగా రైతులు పట్టుపురుగుల పెంపకం పై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు

నల్గొండ మార్చి 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): పంట మార్పిడిలో భాగంగా రైతులు పట్టుపురుగుల పెంపకంపై దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, నరసింహపురం లో రైతు పుండరీకం సాగు చేస్తున్న పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు. పట్టుపురుగుల పెంపకానికి ఉపయోగ పడే భూములు, విస్తీర్ణం, పెట్టుబడి ఖర్చు, వాతావరణ అనుకూలత, కూలీలు తదితర వివరాలను రైతు పుండరీకం ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టుపురుగుల పెంపకం రైతు పుండరీక మాట్లాడుతూ పట్టు పట్టుపురుగుల పెంపకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయని, ఒక ఎకరాకు పెట్టుబడి 8 నుండి 10 లక్షలు ఖర్చు అవుతుందని, ప్రతి సంవత్సరం 8 పంటలు తీయవచ్చని, ఒక పంటకు లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల వరకు ఆదాయం వచ్చిన సందర్భాలు ఉన్నాయని, తాను రెండు ఎకరాల్లో పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టడం జరిగిందని, 2017 సంవత్సరంలో పట్టుపురుగుల పెంపకం ప్రారంభించామని ఇప్పటివరకు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టవచ్చని, ముఖ్యంగా వరి లాంటి మంటలకు వచ్చే తెగులు, ఎలాంటి చీడపీడల బెడద ఉండదని, కేంద్ర ప్రభుత్వం 50%, రాష్ట్రప్రభుత్వం 25 శాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రైతులకు మంచి లాభకారంగా ఇది ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టుపురుగుల పెంపకానికి ఆసక్తి ఉన్న రైతులను ప్రోత్సహించాలని, ఏప్రిల్ 2న గ్రామాలలో నిర్వహించే ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక గ్రామసభలలో పట్టుపురుగుల తోటల పెంపకానికి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పట్టు పురుగుల పెంపకానికి ప్రభుత్వం ఇచ్చే చేయూతను ఉపయోగించుకోవడం, అలాగే వ్యవసాయంలో నూతన సాంకేతికతను, మేలైన పద్ధతులను ఉపయోగించడం ప్రభుత్వ సబ్సిడీ వంటివాటిని పొందడం ద్వారా మంచి ఆదాయం వస్తుందని అన్నారు. రైతులు మూస పద్ధతిలో కాకుండా అన్ని రకాల పంటలు పండించాలని, ముఖ్యంగా జిల్లాలో ఆయిల్ ఫామ్ పట్టు పురుగుల పెంపకానికి ముందుకు రావాలని, వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే ముందుదున్నప్పటికి ప్రత్యమ్నాయ పంటల పట్ల కూడా రైతులు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, ఉద్యాన తోటల పెంపకం, పట్టు పురుగుల పెంపకం చేపట్టాలన్నారు. ప్రత్యేకించి సెరికల్చర్ లో సబ్సిడీ బాగా ఉందని, అంతే కాక ఈ పంటలో ఎలాంటి వృధా అన్నది లేనందున నష్టం కూడా రాదని, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు లాభాలు వస్తాయని, పట్టుపురుగుల పెంపకానికి నల్గొండ జిల్లా భూమి, నీరు, అన్నీ అనుకూలంగా ఉన్నాయని, అలాగే సెరికల్చర్ కు మంచి మార్కెట్ ఉందని, మంచి డిమాండ్ ఉందని దీన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతు పుండరీకం కు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. అన్ని గ్రామాల సర్పంచ్ లు సెరికల్చర్ పంట పట్ల ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలిపారు. కాగా ఇందిరమ్మ ఇండ్ల గురించి జిల్లా కలెక్టర్ సర్పంచులతో మాట్లాడుతూ గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు గురించి ఆరా తీశారు. సెక్రటరీ తో మాట్లాడి వ్యక్తిగత మరుగుదొడ్లకు బుక్ చేసుకోవడం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిని మాట్లాడారు. హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, నరసింహపురం సర్పంచు రాజేశ్వరి, ఇతర గ్రామాల సర్పంచులు, తదితరులు ఉన్నారు.



# చింతపల్లి పంచాయతీ కార్యదర్శులు ఫోరం ఎన్నిక



చింతపల్లి మార్చి18 (ప్రజాజ్యోతి)చింతపల్లి మండలంలోని పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ ఎన్నిక నిర్వహించుకున్నారు.వృత్తి పరమైన సమస్యలు రాకుండా వారి హక్కులు,సంక్షేమం కోసం పనిచేసే విధంగా సంఘం ఏర్పాటు చేసుకున్నారు.ఇవి ప్రభుత్వ ఎన్నిక కాకపోయినా వారి సమస్యలు పరిష్కారం కోసం ఏకతాటిపై ఉండేదుకు ఏ ప్రభుత్వ ఉద్యోగులైన ఇలాంటి సంఘాల ఎన్నికలు నిర్వహించుకుంటారు. వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడం కోసం పదోన్నతులు, వేతనాల పెంపుపై చర్చించుకొని నిర్ణయం తీసుకుంటారు.ఇందులోనే భాగంగా చింతపల్లి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శులు కలిసి మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీఓ సుజాత అధ్యక్షతన ద్వారా ఈ ఫోరమ్ ఎన్నిక జరిగింది.ఎలాంటి ఓటింగ్ నిర్వహించకుండానే ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ మండల అధ్యక్షుడిగా మురళీమోహన్,ప్రధాన కార్యదర్శిగా హరిక్రిష్ణ,ఉపాధ్యక్షులుగా మాలతి,కృష్ణయ్య,కోశాధికారిగా నాగేంద్ర,లను తోటి కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎంపీఓ ఇందుజా హాజరుకగా,పంచాయతీ కార్యదర్శులు అశోక్,రాజు,కవిత,నగసుధా,రేవతి,కవిత కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

**చండూరు మార్చి 18(ప్రజా జ్యోతి)**




నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధి 3వ వార్డు లకినేనిగూడెం గ్రామానికి చెందిన తీగల పాపయ్య (76) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మరణించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పాపయ్య మరణ వార్త తెలుసుకున్న 3వ వార్డ్ కౌన్సిలర్ సామ సుజాత-యాదవ రెడ్డి బుధవారం భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం తక్షణ ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి,పాశం నర్సిరెడ్డి,చొప్పరి నరసింహ ఎల్ఐసి,కారింగు బిక్షం గౌడ్, కళ్లెం సైదులు రెడ్డి,చొప్పరి దశరథ,కారింగు రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్ ఎస్ ఎస్ శిబిరం





### పాల్గొన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్: డాక్టర్ ఎం. వెంకటరమణారెడ్డి

**చండూరు మార్చి 18(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు ప్రభుత్వా డిగ్రీ కళాశాల నుండి ఎన్ ఎస్ ఎస్ శిబిరంలో భాగంగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి శిబిరం బుధవారం ముగియడం జరిగింది.స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వెంకటరమణారెడ్డి హాజరయ్యారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలని,సేవతో పాటు,విద్యాలో కూడా అభివృద్ధి చెందాలని తెలియజేయడం జరిగింది. అనంతరం వాలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్,పిఓ డాక్టర్ ఐతరాజు శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ ఉజ్జిని ఉషా అనిల్ రావు,ఉప సర్పంచ్ వినోద్ రెడ్డి గుండ్రపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, కళాశాల సిబ్బంది బాలసైదులు,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,పద్మజ, జ్యోతి,సంధ్యా, ప్రమీల,సునీత,వెంకన్న తో పాటు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు...



- హాలియాలో ఘనంగా ధావత్ - ఏ - ఇఫ్తార్
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న నియోజకవర్గ మైనార్టీలు

**హాలియా,మార్చి18(ప్రజా జ్యోతి**



మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పిడి రాజకుమార్



అన్నారు.రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని బుధవారం తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలోని లక్ష్మి నరసింహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ముస్లింలకు ఏర్పాటుచేసిన విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనేక కార్యక్రమాలు చేయబడుతుందని ఆయన తెలిపారు.ముస్లింలకు ఇఫ్తార్ విందు,తోఫా అందిస్తూన్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కాకునూరి నారాయణ గౌడ్, చేరుపల్లి ముత్యాలు,నకిరేకంటి సైదులు మాదిగ,చిట్టిప్రోలు కరుణాసాగర్,మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ మజాహర్ మొహినుద్దీన్,షేక్ అన్వరుద్దీన్,మహమ్మద్ బాబుద్దీన్,షేక్ షర్ఫుద్దీన్,షేక్ నసీరుద్దీన్,షేక్ అజీముద్దీన్, తాహాసిల్దార్ బి.చందర్ రావు, ఆర్ ఐ నవీన్ కుమార్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే మందుల సామేలుపై మతతత్వ గుండాలు జరిపిన దాడిని ఖండిస్తున్నాం

**ఆలేరు మార్చి 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత ఎమ్మెల్యే మందుల సామ్యూల్ పై మతతత్వ గుండాలు జరిపిన దాన్నే ఖండిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే బీజేపీ పార్టీ దళితుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి భైరవక నాగరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి హెచ్చరించారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ముద్దపాక కృష్ణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ అనంతరం మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్, స్వామి, సిద్ధులు, రత్నాకర్, శ్రీను ,సంపత్ ,యాదగిరి ,అంజయ్య ,సత్తయ్య ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ బిజెపి పార్టీల తప్పుడు ప్రచారం మానుకోవాలి

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆలేరు మార్చి 18 ప్రజా జ్యోతి**

ప్రజాపాలన ప్రభుత్వంలో ఎట్టి పరిస్థితుల్లోనూ పేదలకు అన్యాయం జరగనీయబోమని వారి ఇళ్ల స్థలాల హక్కులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకుగాను సంబంధిత మంత్రివర్యులు ఆయా శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం లో ప్రజా జ్యోతి విలేకరితో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22 ఏ వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పేద ప్రజలకు సంబంధించిన ఇండ్లు ఇండ్ల స్థలాల విషయంలో ఈమధ్య బీఆర్ఎస్ బిజెపి పార్టీ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను



దృష్టిలో పెట్టుకుని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయిస్తే కాలక్రమమైన పేదలు ఆ స్థలంలో ఇండ్లు నిర్మాణం చేశారని అందులో నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ 1908 యాక్టివ్ ప్రకారం నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 39వేల ఇండ్లు ఆ నిషేధిత జాబితాలో పడ్డాయని దానికి ప్రభుత్వం ఏదో నిషేధితం పెట్టిందని చెప్పి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సెక్షన్ 22 ప్రకారం జాబితాలో చేసినటువంటి ఇండ్లు ఇండ్ల స్థలాలు ఆ సెక్షన్ లో ఉండడంవల్ల వాళ్లకి క్రయవిక్రయాలు లేవని దానివల్ల అట్టి స్థానాలను విక్రయించలేకపోతున్నారని మీ ధర అక్కడ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు ఇలా జరుగుతుందని దుష్ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఇవి అన్ని మాటలు నమ్మకుండా వారికి క్రయ విక్రయాలు చేసే విధంగా ప్రజలకు చూడాలని ప్రభుత్వాన్ని కోరారు . ఆ ప్రొఫెట్ లో ఉన్నటువంటి సెక్షన్ 22 ఏలో ఉన్నటువంటి జాబితాను తొలగించి పేద ప్రజలు అట్టి స్థలాలను ఆ ఇండ్లను క్లైవిక్రాలు చేసే విధంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 18, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు సంస్థాన్ నారాయణపురం మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం 32 కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, లోడే రఘు, చెరుకుపల్లి బీరయ్య, చిలక రాజు చందన తో పాటు పలువురు సర్పంచులు, మండల పరిషత్, రెవెన్యూ శాఖల సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు కావాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశం

## జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



నల్గొండ మార్చి 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు కావాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. బుధవారం తన చాంబర్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం షెడ్యూల్ ను జారీచేయనున్నదని, ఇందులో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ వారిగా ఏజెంట్లను నియమించాలని కోరారు. 2002 లో ప్రత్యేక సమగ్ర సవరణ



కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, 25 సంవత్సరాల తర్వాత తిరిగి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ ఐ ఆర్ లో మ్యాపింగ్ కానీ వారిని తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకోమని చెప్పాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ భాగంగా ఓటర్ గా నమోదయ్యేందుకు ఉన్న అర్హతలు తెలియజేస్తూ భారత పౌరుడై ఉండి,18 సంవత్సరాలు పూర్తి చేసి, సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించేందుకుగాను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఈఆర్వోలు, మండల స్థాయిలో ఏఈఆర్ఓ, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు ఉంటారని కలెక్టర్ వెల్లడించారు. దీన్ని దృష్టి లో ఉంచుకొని అన్ని రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఏజెంట్లు పారదర్శకంగా ఉండాలని, వీరి ద్వారా ఓటర్లకు ముఖ్యంగా మ్యాపింగ్ కాని వారికి మ్యాపింగ్ చేసేలా అవగాహన కల్పించాలని, ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ గురించి అందరికి తెలియజేయాలని ఎన్యుమరేషన్ కానీ వారు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ చేయించుకునేలా చూడాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లు మ్యాపింగ్ కాని వారందరూ మ్యాపింగ్ అయ్యేలా అవగాహన కల్పించాలని, ఎన్యుమరేషన్ విషయంలో బిఎల్ఎ లను నియమించడంతో పాటు, బిఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు సహకరించాలని, ఎన్యుమరేషన్ దరఖాస్తులను అందరు ఓటర్లకు ఇప్పించేలా చూడాల్సిన బాధ్యత బిఎల్ఏ, బిఎల్ ఓ లపై ఉందని ఆయన చెప్పారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ లు గృహాలను సందర్శించడం జరుగుతుందని ఇంకా మ్యాపింగ్ కానీ వారు మ్యాపింగ్ చేయించుకోవాలని, ఎన్యుమరేషన్ కై ఎన్నికల సంఘం సూచించిన 12 డాక్యుమెంట్లలో ఏదో ఒకటి ఆధారంగా చూపించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ముంతాజ్ అలీ, బిజెపి నుండి లింగస్వామి, టిడిపి నుండి రఫీ, ఏఏపి నుండి అద్దంకి రవి, సిపిఐఎం నుండి నర్సిరెడ్డి, బి ఎస్ పి నుండి యాదగిరి, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, ఎన్సీపీ నుండి రఫీ, ఎం ఐ ఎం నుండి బషీరుద్దీన్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# రంజాన్ పర్వదినాన్ని సోదరభావంతో, మతసామరస్యంతో జరుపుకోవాలి

## రంజాన్ సందర్భంగా ప్రభుత్వ పరంగా మైనార్టీలకు దావత్-ఏ - ఇఫ్తార్ విందు, ప్రభుత్వ సహాయాలు

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్గొండ మార్చి 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనార్టీలకు దావత్ - ఇ - ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.







బుధవారం నల్గొండ లోని స్టార్ ఫంక్షన్ లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన దావత్- ఏ- ఇఫ్తార్ విందులో కలెక్టర్ పాల్గొన్నారు. రంజాన్ సందర్బంగా ప్రభుత్వం పేద మైనార్టీ లకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను (తోఫా) పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు మొత్తం 5,250 గిఫ్ట్ ప్యాకెట్లు కేటాయించగా, నల్గొండ నియోజకవర్గానికి 1, 250 ప్యాకెట్లు అందజేయనున్నట్లు చెప్పారు.
మైనార్టీ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని..... మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ఈ పథకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని అల్లా కృపతో శాంతియుతంగా, సౌభ్రాతృత్వంతో జరుపుకోవాలని, రంజాన్ సమాజంలో ఐక్యతను పెంపొందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆఫీజ్ ఖాన్ డి. ఎస్. పి శివరాంరెడ్డి డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, తహసిల్దార్ పరశురాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి బషిరుద్దిన్, డాక్టర్ ఎంఏ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండలో ఇబ్బంది పడుతున్న రైతులకు నీరు అందించడం గొప్ప వరం

గో లనుకొండ గ్రామ సర్పంచ్ యాదిరెడ్డి




ఆలేరు మార్చి 18 ప్రజా జ్యోతి

ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్న రైతులకు చెరువులు కుంటలు నిండే పరిస్థితి రావడంతో రైతులను ఎంతో పెద్ద ఊరాటం జరిగిందని గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాలువల ద్వారా వస్తున్న నీటి విడుదలపై గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామానికి నీరు అందించడం గొప్పవరం అన్నారు ఎన్నడు లేని విధంగా కాలువలు ద్వారా నీటిని విడుదల చేయడం గ్రామ ప్రజలు చేసుకున్న పుణ్యం అన్నారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 200 నుండి 300 ఎకరాల వ్యవసాయ భూములు నీరు చేరే అవకాశం ఉంది అన్నారు. గ్రామ రైతులు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భీమగాని శ్రీనివాస్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బందారపు మధు, పాల సొసైటీ చైర్మన్ రాములు, వార్డు సభ్యుల సత్యనారాయణ, అడ్వకేట్ హరిబాబు, ఉపసర్పంచ్ యాదగిరి, నాయకులు రామకృష్ణ, పాల్గొన్నారు

# కెసిఆర్ పాలనలో వ్యవసాయానికి స్వర్ణ యుగం

గరిడేపల్లి,మార్చి18,(ప్రజా జ్యోతి):



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర వ్యవసాయ రంగం స్వర్ణయుగాన్ని చూసిందని హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్,సింగిల్ విండో డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ అన్నారు.గరిడేపల్లిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ,పదేళ్ల పాలనలో రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. రైతుబంధు వంటి వినూత్న పథకంతో నేరుగా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమచేసి రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.సాగునీటి ప్రాజెక్టుల విస్తరణతో లక్షల ఎకరాలకు నీరందించి,బీడు భూములను సస్యశ్యామలం చేశారన్నారు. రైతు బీమా, ఉచిత విద్యుత్,మార్కెట్ సదుపాయాల మెరుగుదల వంటి చర్యలు రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని వివరించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ, రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో రైతన్నలు గౌరవంతో జీవించారని, వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారిందని, ఆ స్వర్ణయుగాన్ని మళ్లీ తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

# చిన్నకాపర్తి సౌమ్య విద్యామందిర్ లో ముందస్తు ఉగాది వేడుకలు

చిట్యాల మార్చి 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో బుధవారం ముందస్తుగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళమైన ఉగాది పచ్చడిని, భక్షాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా ఉగాది శుభాకాంక్షలు తెలుపుకొని పచ్చడిని సేవించి, భక్షాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ మాట్లాడుతూ జీవితంలో కష్టసుఖాలు, లాభనష్టాలు సర్వసాధారణమని, అన్నింటినీ సమంగా స్వీకరిస్తూ ప్రతిరోజును ఆనందంగా గడపాలని, ఉగాది స్ఫూర్తి, కొత్త లక్ష్యాలతో ముందడుగు వేయాలన్నారు. విద్యార్థులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ప్రాశస్త్యం, పంచాంగం, ఉగాది పచ్చడి విశిష్టత, సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు అన్నిరంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పండుగలు మన వారసత్వ సంపదగా భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వసంత ఋతువులో ఉగాది పర్వదినం రోజున చెట్లు పచ్చగా చిగురిస్తూ ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే ఉత్సాహం విద్యార్థుల జీవితాల్లో నిండి ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిణి, విద్యార్థులు బోగ ఆనంది, మెట్టు వర్షిత, ఆకుల సుప్రీత్, కొత్త ప్రణీత్, మెట్టు శివతేజ, కార్తీక్, దివ్యశ్రీ, కావ్య, ప్రణవి, రిచిత, శ్రీకృష్ణప్రియ, పవిత్ర, జ్యోతి, ఇందు, రిషా, వర్షిత, సహస్ర, శృతి, హన్సిక, ప్రతీక్, అలీన తదితరులు పాల్గొన్నారు.





# ఇఫ్తార్ విందులో రంజాన్ కిట్ల పంపిణీ

### పాల్గొన్న తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి సర్పంచ్ లు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 18, (ప్రజాజ్యోతి) : రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మహబూబియా మసీదులో బుధవారం ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రంజాన్ తోఫాను స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి




లింగస్వామి తో పాటు తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం సర్పంచ్ లోడే రఘు, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, ముద్దంగుల నరసింహ, అంతటి ధనరాజ్ గౌడ్, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేశం, పందుల యాదగిరి, నీళ్ల అనిత శంకర్, సింగపంగ ప్రశాంతి రమేష్, బాలగొని మల్లేష్, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఆజం, రహీం షరీఫ్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం వెంకన్నను పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య

**నూతనకల్.. మార్చి 18 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన మహేశ్వరం వెంకన్న పి ఆర్ టి యు



ఉపాధ్యాయ సంఘ నాయకుడు ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకోవడంతో బుధవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్ ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ జటంగి గణేష్ బంటు బద్రి కారింగుల రాజు నెల్లుట్ల మహేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తమ్ కుమార్

హుజూర్ నగర్ మార్చి 18 (ప్రజా జ్యోతి)

శ్రీ పరా భవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్ని శుభాలు జరగాలని విజయాలు సిద్ధించాలని సమృద్ధిగా వానలు కురిసి రైతులకు మేలు కలగాలని సకల వృత్తుల వారు ఆనందంగా సుభిక్షంగా ఉండాలని పల్లెల్లో పట్టణాలలో ప్రతి ఇల్లు కలకలాడుతూ ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు ఉగాది పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

# మలకపేట యశోద వైద్య నిపుణుల సమన్వయ చికిత్స తో యువతికి ప్రాణ రక్షణ

### కడుపు, ఆహారనాలంలో తీవ్రమైన వాపు ఏర్పడినది

**నల్గొండ మార్చి 18 (ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణం బుధవారం యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గుత్తా శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో వైద్య బృందం చేపట్టిన చికిత్స వివరాలు తెలిపారు. ఇటీవల ఒక ఘటనలో 28 ఏళ్ల మహిళా సుమారు 10-15 మిల్లీలీటర్ల పారా క్వాట్ విష పదార్థాన్ని సేవించినట్లు సమాచార మేరకు ఆమెను మొదట స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ గ్యాస్టిక్ లావేజ్ చేసి ఒకసారి హీమో పర్ఫ్యూషన్ చికిత్స అందించారు. అనంతరం వారు మెరుగైన వైద్య చికిత్స కోసం ఆమెను యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్ పేట కు తరలించారు. అక్కడ జనరల్ మెడిసిన్, నేఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటలజీ, మరియు పల్మనాలజీ




నిపుణుల బృందం సమన్వయంతో ఆమెకు అత్యవసర చికిత్స ప్రారంభించారు. ఆసుపత్రిలో చేర్చిన తర్వాత వివరనాత్మక వైద్య పరీక్షలో ఆమెకు తీవ్రమైన కిడ్నీ దెబ్బ తినడం తో పాటు జీర్ణాశయ శేష్మక పోర దెబ్బతిన్నట్లు గుర్తించారు. గ్యాస్ టోటంరాలజి నిపుణుల సూచన మేరకు చేసిన యు ఫర్ జి ఎండోస్కోపీ పరీక్షలో ఈరోసివ్ గ్యాస్ట్రీస్ మరియు గ్రేట్ డి ఈసో పగటిస్ ఉన్నట్లు తేలింది. ఇది విషపూరితం కారణంగా కడుపు మరియు ఆహారనాలంలో తీవ్రమైన వాపు ఏర్పడినట్లు సూచిస్తుంది. ల్యాబ్ పరీక్షలో వైట్ బ్లడ్ సెల్స్ పెరగడం మరియు కిడ్నీ పనితీరు క్రమంగా తగ్గడం గమనించారు. యూరిన్ డయాతియోనైట్ పరీక్ష పాజిటివ్ రావడంతో పారాక్వాట్ విషపూరిత నిర్ధారణ అయింది. ఈ సమయంలో చికిత్స కొరకు పలువురు నిపుణుల సూచనలు తీసుకున్నారు. డాక్టర్ జి సుధాకర్ సీనియర్ కన్సల్టెంట్ నేఫ్రాలజిస్ట్, డాక్టర్ కిషన్ నున్న వాత కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజి, హేపటాలజిస్ట్. డాక్టర్ ఉగందర్ బట్టు ఇంటర్నేషనల్ పల్మనాలజిస్ట్, వీరి ఆధ్వర్యంలో ఎడమ ఊపిరితిత్తుల దిగువ భాగంలో స్వల్ప ఫ్లూరల్ అఫీషియల్ మరియు అటేలా కాస్టిస్ కనిపించడంతో ఊపిరితిత్తుల సంరక్షణ చికిత్స అందించారు. చికిత్స కు రోగిక్రమంగా స్పందించి కిడ్నీ పనితీరు మెరుగుపడుతూ రావడంతో పాటు హెపటైటిస్ లక్షణాలు కూడా తగ్గాయి. ఆమెకు సాఫ్ట్ డైట్ ఇవ్వగా బాగా సహకరించింది. రైల్స్ ట్యూబ్ మరియు పోలీస్ క్యాథేటర్ తొలగించారు. క్రమంగా ఆమె శారీరకంగా కోలుకొని స్వయంగా నడిచే స్థితికి వచ్చింది పరిస్థితి




మెరుగుపడంతో అవసరమైన మందులు మరియు ఫాలో అప్పు సూచనలతో కుటుంబ సభ్యుల అభ్యర్థుల మేరకు డిశ్చార్జ్ చేశారు. డిచ్చాడు సమయంలో రోగి ఆరోగ్యంగా స్థిరంగా ఉంది ఆమె సాధారణంగా ఆహారం తీసుకుంటూ కిడ్నీ మరియు కాలేయం పనితీరు మెరుగుపడుతున్నట్లు వైద్యులు తెలిపారు తదుపరి ఫాలోఅప్ కోసం రక్త పరీక్షలు ఏబీజీ మరియు చాతి ఎక్రే చేయించుకోవాలని సూచించారు యశోద ఆసుపత్రి యజమైన స్పందన ఈ కేసు అత్యంత ప్రమాదకరమైన పారాక్వాట్ విషప్రయోగాలను సమర్ధంగా నిర్వహించడంలో మలక్పేట యశోద స్వరూప స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉన్న ఆధునిక క్రిటికల్ కేర్ సదుపాయాలు మరియు మల్టీ డిసిప్లినర్ వైద్యుల నైపుణ్యం మరోసారి వెలడయ్యాయి. విష ప్రయోగం వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ధారణ మరియు డయాలసిస్ వంటి ఆధునిక చికిత్సలు అలాగే జెండాల్ మెడిసిన్ నేఫ్రాలజీ గ్యాస్ట్రోఎంటలజీ మరియు పలమనాలజీ నిపుణుల సమయంతో అందించిన వైద్య సేవలు రోగిని ప్రాణాయామం నుంచి కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి అని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్పేట హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ కే శ్రీనివాసరెడ్డి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తెలిపారు.

# మఠంపల్లిలో ధావతే ఇఫ్తార్ విందు

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల మైనార్టీలు

**మఠంపల్లి మార్చి18(ప్రజాజ్యోతి)**

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఎమ్మార్వో లావూరి మంగ అన్నారు.రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విఆర్ఎల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని ముస్లింలకు ఏర్పాటు చేసిన విందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనేక కార్యక్రమాలు చేయబడుతుందని తెలిపారు.ముస్లింలకు ఇఫ్తార్ విందు,తోఫా అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కరీం,సర్పంచులు భూక్యా రవీందర్ నాయక్,బానోతు భాస్కర్ నాయక్,మాలోతు భద్రమ్మ,అమరారపు వెంకటేశ్వర్లు,బాణోతు తేజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోతు తులసి రామ్,ఆర్ఐ జానీ పాష,మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

